సకలేశ్వర శతకం

Sl No 312

13271

శ్రీ

సకలేశ్వరశతకము

ఇది

పొన్నలగాని సూర్యనారాయణచే

రచింపఁబడి

బెజవాడ తాలూకా గొయ్యూరు గ్రామమునసబు

చిగురుపాటి వెంకటసుబ్బారావుగారి

ధనసహాయమున

చంద్రికా ముద్రాక్షరశాలయందు ముద్రించి

ప్రచురింపఁబడియె.

గుంటూరు.

1915.

విజ్ఞప్తి

శ్రీమద్విద్వత్కవి శిరోమణులారా!

నేను గార్యాంతరమువలన బెజవాడ తాలూకా కొయ్యూరుగ్రామమునకుఁ బోయినప్పుడాయూరిమునసబుగారును నామిత్రులునగు శ్రీచిగురుపాటి వెంకటసుబ్బారావుగారు ప్రస్తావవశమున నాతో మాయూరనున్న శ్రీసకలేశ్వరస్వామి వారిమీఁదనొక శతకమును రచింపుఁడని సెలవిచ్చిరి. అనంతరము మేమిరువురమాయాలయమునకుఁజని స్వామివారిని సందర్శించితిమి; అందుచే నాకధికానందముచు, శతకమునురచింపనస్మాదృశమూఢ మానసునకెట్లు సాధ్యమగు? నను విచారమును నొక్కుమ్మడి మనంబునంబ్రవేశింపఁగాఁ, బ్రమాదవశమునఁగలిగిన దోషములను సహృదయులు సదయులై మన్నింపఁగలరను నమ్మికచేతను, బరమేశ్వరునిపై నాకుఁగలిగిన భక్తిచేతను, మిత్రప్రేరణముచేతను, నట్టివిచారమును బాసియిట్టిశతకమునురచించితిని గాననిందున్న దోషములనుసహించిమన్నింపఁ బ్రార్థించుచున్నాఁడను,

పటమట
బెజవాడపోష్టు
ది 17-2-1915.

ఇట్లు
విద్వజ్జన విధేయుఁడు
పొన్నలూరి సూర్యనారాయణ.

శ్రీసకలేశ్వరశతకము.

ఉ॥ శ్రీరమణీశముఖ్యసుర శేఖర సంస్తవభావనాపరా
ధీరవతంసమానిజనదివ్య మనోంబుజబింబభాస్కరా
శారదవారిదాబ్జసితసారస నారదపారదేందురు
గ్ధీరసదృక్శరీర సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 1

చ॥ ధృతకనకాద్రిచాప, సముదీర్ణమనోభవ గర్వహారణా
ర్జిత సుయశఃప్రదీప, మునిసేవిత నిర్గుణసౌమ్యరూప, ని
ర్జితదనుజ ప్రతాప, స్వవశీకృత చంద్రికలాకలాప, సం
హృతభవజాలపాప, సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 2

ఉ॥ అంగజదర్పభంగ, యమరారిసమూహతమః పతంగ, ని
స్సంగ మనోబ్జభృంగ, హిమశైల సుతాపరిభూ[illegible]ద్యదు
త్సంగ, పరశ్వధప్రహత శత్రుచయాంగ,జటా[illegible]గంగ,యో
లింగ, వృషోత్తురంగ, సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 3

చ॥ అమలయశోవిశాల, సుజనాదృతసద్గుణశీల, భక్తసం
యమిచయపాల, యాశ్రితజనాఘనివారణ[illegible], ఫాలనే
త్ర మహితకీలికీల; సతతస్ఫుట దివ్యకృపాలవాల, యో
హిమకరకాంతిజాల సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 4

చ॥ అకలుషమాని మానసవిహార, పటీరమరాళహారశీ
త కుధరచంద్రరుఙ్నిభనితాంత సముజ్జ్వల పూర్ణరోదసీ
ప్రకటితకీర్తిభార, యుడురాజవిభాసిత మౌళిదార, ని
న్నిఁక విడనాఁడనేర, సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 5

ఉ॥ తాపసచిత్తనీరజవితానగళ న్మకరందమత్తభృం
గా, పరిభూతదర్పక, నికామవిదగ్ధపురా, శుభప్రదా,
పాపలతావితాన నిరవద్యలవిత్ర, ధనేశమిత్ర, శూ
లీ పృథుభూతిశాలి సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 6

చ॥ చెలువగు వేడ్కతోడ దృఢచిత్తుఁడనై తగఁ జంపకోత్పలం
బుల శతకంబు మాలికగఁ బూనుచు నిన్గయి సేయుచుంటి న
గ్గలికపుమోదముం గనుము కైరవబంధుఁడు నూలిపోగుకై
యొలసెడునట్లు నీవు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 7

చ॥ సదయకవీంద్రులార! బుధసత్తములార! గుణాఢ్యులార! స
మ్మదముదలిర్ప మచ్ఛతకముం గని తప్పులు సైఁచి త్వత్కృపా
భ్యుదిత మరందబిందుచయముం వెదఁజల్లుఁడు నాదుపైనటం
చెదఁ గడు వేఁడుకొందు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 8

ఉ॥ ఘోరకృతాంతదండమువకుం మదిబెగ్గిలి, తావకానుకం
పారమ్యశ్రీయ వాఙ్నిచయవర్ధిత మాని మనీషఁగాంచి యా
ధారము నాకునీవయని తావకదర్శన మిష్టు వేఁడెదన్
హీరసదృక్శరీర సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 9

ఉ॥ అంతకకింకరప్రకర మాతతభీకర వేషమొప్పఁగన్
జంతలపాలుగాగ మముఁ జేయకమున్నె, త్వదీయపాదముల్

స్వాంతము వర్ణ భజించిన శుభంబగు మాదృశపాలికంచు నా
హింతును భక్తి తోడ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 10

చ॥ గురుతరపాపసంతమసకుంఠితమైన మనోంబుజంబులో
మొరసెడుఁ గామలోభమదమోహముఖావగుణద్విరేఫముల్;
అరయుఁగఁదావకీన సముదంచిత దర్శనభాస్కరో దయం
బెఱుఁగఁగఁజేయుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 11

ఉ॥ కామముఖారి షట్కము వికారముఁ గూర్పఁగఁ బొంచి [యుండి రా
మాముఖదర్శనంబులను మానకదీనునిఁ జేసితై చనో
కామహరా! త్వదీయపదకంజము మద్వ్యథఁబాపకున్న నే
నేమియొనర్పువాఁడ? సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 12

ఉ॥ ఎవ్వరు మిత్రులై నిరతమెంతయు దుర్వ్యసనంబు నేర్పిరో
యెవ్వరికిన్ మదీయగతి యివ్విధి బాధకమయ్యె వారునన్
దవ్వులనైనఁ జూడరు వృథాగద యిట్టికు మైత్రి? నీవుగా
కెవ్వరు దిక్కు నాకు? సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 13

ఉ॥ ఆదరశూన్యుఁడన్, బరధనాపహరుండ, మనీష్యలీకసం
పాదకుఁడన్, సతీహృదయబాధకుఁడన్ గద నేను 'నాదుపై
నాదరమింతఁ జూపుము మహాత్మ!' యటంచడుగంగ నోరురా
దీ దివసంబునందు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 14

చ॥ పరతరుణీధనంబులను భావమునందునఁ గోరునేను మ
త్సరపరిపూర్ణదుర్హృదయ సఖ్యముఁ గోరిన నేను సజ్జనా
దరణకపాత్రతన్ వటలి దాష్ట్యము చేసెడు నేను మిమ్మునె
ల్లెఱుఁగఁగఁ బూనుకొందు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ సుమతి వచించు నీతుల కసూయను జూపుచు, నిష్ఠురుఁడైనయ
క్కుమతి మహా ప్రబోధనలకున్ జెవియొగ్గుచు మోహ
[ముఖ్యదు
ర్దమదశక్రియారభటి ధర్మముఁదప్పినవాఁడఁ గావవే
హిమకరమౌళిభూష సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 16

చ॥ కలదాత్వదీయభక్తియధికంబుగ మద్హృదయంబునందు; ని
ర్మలజలజాత లబ్ధమకరందము మించెను దుష్టమిత్రు ప
ల్కులులభియింపఁజాలునెడ లుబ్ధత నిక్ వినునాదుడెందమే
నిలనెటు మేలుఁగాంతు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 17

చ॥ యమునసభాస్థలంబున భయంబునబోనటు లెక్కి-ధర్మశా
స్త్రమువిధియించుశిక్షలకుఁ దాళకనిన్ను భజింతునో? భజిం
ప మనసురాదో తెల్పఁదరమా?ననుఁదప్పులుసైఁచి కావుమా
హిమకరమౌళిభూష సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 18

ఉ॥ ఓరజతాద్రివాస!యయయో! మదముఖ్యరిపుప్రకాండమన్
ఘోరదవానలంబు నెలకొన్నదినామదిఁ; బ్రేమ నీదయా
సారమునిప్పుడిచ్చి భయసంభ్రమమున్ హరియింపవేడెదన్
హీరసమాన తేజ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 19

చ॥ తలపఁగ లోకమందు నలధర్మమధర్మము రెంటనిల్చు; ను
జ్వలరమణీయ దేహములునచ్చు;ముముక్షువులైనవారిచేఁ
తలుదెలియంగ లేక నిరతంబు నధర్మపథ ప్రచారినై
యెలసితిఁబాపమిప్డు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 20

ఉ॥ అన్యసతిన్ సహోదరిగ నాత్మఁదలంపక పేదవారలన్
మాన్యగుణాత్ములన్ గని వినమ్రతఁబోషణ సేయకుండి సా

జన్యముతోఁ జరింపక విశాలదురాత్ముఁడనైన నన్ను మా
లిన్యనిఁగావుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 21

ఉ॥ క్రూరులమైత్రి నాకు సమకూరుటఁ జేసి, యఖర్వగర్వదు
ర్వారమతిన్ మనీషులఁగరంబును నిందయొనర్చి, నిచ్చలున్
వారలశాపముల్ వడసివచ్చితి నీదరి; కీవుగాక న
న్నేరు భరింతురయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 22

చ॥ కినుకమెలర్ప దండధరకింకరు లుగ్రవికారరూపులై
ననువధియించువారని మనంబున నెంచఁగలేదు సాధుపీ
డనమును నేనొనర్చెదు నెడన్, దురితంబులొనర్చువేళ న
న్ననయముఁ బ్రోవుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

ఉ॥ పండితమండలీసదయ వాక్యము నాకు రుచింపకున్కి, మా
రుండు నిశాతబాణములఁగ్రోధముతో వైవఁగఁ బాంసులా
కాండసుఖంబుఁగోరి తమకంబును బాపుకొనంగలేక మే
నెండఁగఁ జేసికొంటి సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 24

చ॥ వ్యసనములందుఁ జిక్కి, యనయంబు నిరంకుశ దాష్ట్యరాజ్యసా
ధ్వసకరచిత్తసీమకు నితాంతము పట్టముఁగట్టుకొన్న వా
రి సఖుఁడనై నన్నుఁగడుఁ బ్రేముడిఁ బ్రోవుమనంగ భీతినా
కొనఁగెను నిన్నుఁదల్ప సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 25

ఉ॥ నిన్ను జయింపఁబూనిజననిందితుఁడైక మఁగార్యమొందె నా
క్రొన్ననవిల్లుకాఁడు; తమకున్ గడుభక్తుఁడనైన నన్ను నా
పన్ననిఁ జేయఁ జూచెదవు పాడియె? శాత్రవుభంగి దాసు నీ
వెన్నఁగవచ్చునయ్య? సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 26

చ॥ అతులితభక్తితోఁ దనదయంబునునిన్ భజియించి మోక్షము
ద్వైతగతిఁ బొందనెప్పుడు మహాత్ములమానులఁ గాచునట్లు దు
ర్మతినగు నన్నుఁ బ్రోచుటకు రమ్ము చిదాత్మక తేజమిమ్ము సే
నితభుల వేఁడసర సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 27

ఉ॥ కంటికి రెప్పవోలె ననుఁ గాచుచునుండుము దేవయంటి; నీ
బంటను బాపశూన్యునిగఁ బాగొనరింపుమటంటి; జెంత నీ
వుంటయె చాలునంటి; దయ యొప్పఁగ దర్శనమీవెయంటి నీ
యింటికి వత్తునంటి సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 28

చ॥ నతజనులందుఁ జూపు కరుణారసమున్ మదభీష్టసిద్ధికై
సతతముఁ బంపరాదొకో? యసౌఖ్యదదుస్సహపాపదోషపో
షితహృదయుండనైతి; నెటుఁ జెందఁగవచ్చును నీదు సన్నిధిన్
హితముగఁ దెల్పుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ గురులయెడం గృతఘ్నతయుఁ, గ్రూరులతోఁ బరిపూర్ణ [మైత్రియున్
సరస కవీంద్రపండితులసన్నిధి గర్వము, సజ్జనాళియం
దరిది తిరస్కృతిం బరపినట్టి దురాత్ముఁడనైన నేనుని
న్నెఱుఁగు తెఱంగుఁ దెల్పు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ కఱకుదురాత్మచేష్టలకుఁ గాసిలి, నన్ గని 'యేలచావఁడీ
మొఱకని తిట్టు సజ్జనసమూహము; వారిని బాధపెట్టు ని
త్తెఱఁగు సహింపుమయ్య నను దేఁకువఁ బోషణసేయుమయ్య ని
న్నెఱుఁగఁగఁ జేయుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ కపట మునీశ్వరప్రకట గర్వముఖర్వము డుంపలేదు ని
ష్కృపకుజనాళిసేరు విపరీతపు భూములఁ బ్రాయలేదు సా

ధు పృధులబోధనల్ మదికిఁదోఁపఁగఁజేసి కొసంగ లేదు శూ
లి! పరమమహానిపాల! సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 32

చ॥ మదికిననవ్యమైనపనిమానక, డబ్బుగడించిమిత్రులున్
సదమలయాచకుల్ నృపులుసత్క్రియఁ జేసెడివారువచ్చినన్
ముదమునువీడి దుఃఖమును బొందెడి లోభులవీడినాఁడ నీ
విది నిజమంచునమ్ము సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥33

చ॥ శివ!కుజనాంతకా! నిజముచెప్పెద నిద్దిమొదల్ నిరంతరం
బవిరళజారమైత్రివిడనాడుదు; దుర్మతియుక్తజారిణీ
నివహముఁజూడనొల్ల, నపనిందకుఁబాల్పడనోప బాపురే
యివి ననుఁబాడుచేసె సకలేశ్వరశంకరపార్వతీశ్వరా॥ 34

ఉ॥ ఆరసియార్ష్యలతోఁదనరునట్టి మహాత్మవిదూరులార! యే
పేరును బెంపులేక పృథివిన్ జరియించెడి లోభులార! మీ
రారసినాడుమైత్రివిడనాడుఁడటంచువచించువాఁడ నో
హీరసమానతేజ! సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 35

ఉ॥ పంకిలచిత్త! నిర్మధనభారవహాంపుఁద్రిశూలమున్ నిరా
తంకదయారసంబొలుకుధర్మవచో నివహంబుఁదాల్చి నా
వంకకువచ్చి కల్మషనివారణంబొనరింపుమయ్య నే
నింకను వేడనేర సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 36

చ॥ తెలియనివాఁడనయ్యు నతిధీవరులంగని దుష్టభాషణా
వలిని బరంగఁజేయుటనువారిని "బ్రోవు" డటంచు వేఁడ నె
ట్లలవడుధైర్యమిప్డు? నను నాశ్రితుదర్శనమిచ్చి కావుమా
యుఽసదయాత్మదేవ! సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 37

చ॥ మునిజనకల్పకంబ మదముఖ్యరిపుప్రవిశాలమైన నె
మ్మనము త్వదీయభక్తజనమార్దవ సంయుతసత్క్రియాళికి
క్కనొసఁగదయ్యెదీనిదగుగర్వముసర్వము బాపుమయ్యయో
యినశశివహ్నినేత్ర! సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 38

ఉ॥ నీనిలయంబు వెండిమల నీసఖులో ప్రమథాళి నీయవా
ఙ్మానసగోచరంబగు నుమాపరిభూషిత దర్శనంబు స
మ్మానితరీతినిచ్చి, కనుమా యనుమానముఁబాసి ప్రేమనెం
తే నయలీలఁగొల్తు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 39

ఉ॥ ఏదినిరంతరంబును మునీంద్రబుధేంద్ర సురేంద్రవాంఛితం,
బేది సమస్తమంగళద, మెయ్యదితావకపాదపద్మ సం
పాదితమట్టిరేణువును బాపమువాయఁదలఁ ధరింతు ని
మ్మేదియు వేడఁబోను సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥40

చ॥ అరయ శిరీషసూనమృదుతాభమృదుత్వయుతంబులై మునీ
శ్వర సుమనో మనోబ్జచయసౌఖ్యద బాలదివాకరారుణ
స్ఫురణములైనమీదుపదముల్ స్మరియించుటకన్న గొప్పగా
నెఱిఁగెడు నద్దియేది? సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 41

చ॥ మునులుబుధుల్ త్వదీయమగు మూర్తినిగాంతురుడెంద
(మందు; వా)
రినిగడుఁబ్రోచుచుండుటయె ప్రీతియగుఁ గదనీకు? మూఢులౌ
మనుజులు మాదృశావళుల మాట కనుగ్రహమింత లేకపో
యెనె? కరుణాంతరంగ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ తెలిసియొ యౌవనప్రకటతీవ్రమదస్ఫురదంధకారతం
దెలియకయో యొనర్చుబుధనిందితకార్యములెల్ల సైఁచియు

జ్జ్వలభవదీయపాద జలజాతమరంద రసాళిగాఁగ న
న్నలయఁగ జేయుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ మలయసమీర బాలకుఁడుమాకడనాడుటయేటిసౌఖ్య? మ
జ్జలజపరిమళంబు విలసజ్జలజాక్షుల పొత్తులే సుఖం
బులనొడఁగూర్చు? నీదయనుబొందుటకై జతనంబుసేయుమా
కిలఁ గరుణాంతరంగ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 44

చ॥ మలయసమీర డింభకుఁడుమందగతింజనుదెంచిమాపయిం
జెలఁగినఁ, బాంసులామణులు సేరితదీయకటాక్షవ్యాలికల్
వలపునబంపినన్, సుఖమువర్ధిలునే భవదీయ దర్శనం
బెలసినవారికెన్న సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 45

ఉ॥ కైతవభిల్లరూపమును గైకొని, గాండివితోడఁబోరి వి
ఖ్యాతబలాన్వితుండయిన గాండివిచండపరాక్రమక్రమో
పేతతకై ముదంబెనసి యింపగు పాశుపతాస్త్రమిచ్చితే
నీతత్ప్రభావునన్ను సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 46

చ॥ హృదయమునందు గుంపులయి యేరికిఁబాపవశంబుగాకదు
ర్మదసహకారులౌచునుస్థిరత్వముగాంచెడుపాపముల్ భయా
స్పదములుగాన పాపములువాయననుగ్రహముంచిరమ్మునా
యెద నినుఁగొల్చువాఁడ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ అనితరసాధ్య మంగళగుణాకర! నీకమనీయపాదముల్
మనమున నిల్పుకుంటకు క్షణక్షణముల్ దురితప్రపంచముల్
బెనఁగొనియుంట కారణము వీనిహరింపఁగ నీవుగాక పో
యినఁ బ్రభువెవ్వఁడయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

ఉ॥ పోఁడిమిమీఱి పాపపరిపూర్ణమనంబు నడంపలేకయు
న్నాఁడను నీదుమంగళ దసామము డెందమునందుఁ గొల్చుచు
న్నాఁడను భక్తుఁడన్ గదమనంబునఁ బ్రేమ మెలర్పఁగావుమా
యేఁడకుఁ బోవువాఁడ? సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 49

ఉ॥ పాపలతాలవిత్రములు, బంధురసంస్కృతిచైత్రముల్, జగ
ద్వ్యాపితభక్తిసత్త్రములు, లదాంభికమిత్రములైనమీముని
స్థాపితసచ్చరిత్రము, లసంఖ్యములన్ వినిమిమ్ముఁ జూడఁగా
నేపునఁ గోరినాఁడ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 50

[శుభో

చ॥ అరయ నమశ్శివాయ యని యాత్మఁ దలంచుచు, భస్మమున్
త్కరమున నొసంగఁ దాల్చుచు నదంభపుభక్తిని దేవళంబులోఁ
బరఁగెడు ఘంటికారవముఁ బ్రాకటరీతిని విన్న నేను నీ
యిరవును జేరనెంతు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 51

చ॥ సకలదురాత్మకార్యములు, సల్పఁ బ్రయత్నము సేయువాఁడనే
నొకఁడనె కాదు భూస్థలిన యామయమానసులైనవారు వే
లకొలఁదియున్నవారు సకలస్తవనీయ క్షమించి మాదు పా
లికిఁ జనుదెంచుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 52

ఉ॥ ముంచితి మోహవారినిధిఁ బొల్పగు మన్మతి నాక; బిట్టుఁ జే
యుంచితిఁ బాపకార్యముల నెంతయు నామది చేత; నిష్ఠగాం
క్షించితి నీదురూపమును; జెచ్చెరఁ గన్పడువాఁడవంచు నూ
హించితి పాపతోడ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 53

చ॥ శలభములగ్నియందుఁ బడి జచ్చెడు చాడ్పున నాదుశత్రులు
జ్జ్వలభవదీయపాదయుగభక్తిసమార్జితయోగ్యచేత సా

విలసనమొందు నెప్పుడతిభీకరరీతిని ద్రుగ్గుడారో న
న్నలసి వచింపుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥54

ఉ॥ నావలె నెవ్వరైన రిపునాశము జేయుమటంచు వేడఁగా
నీవటకేగినావా? గిరినిష్ఠయొలర్పఁదపంబొనర్పఁగా
నావచనంబు నామొఱ మనంబునకెక్కవా? పల్కవేమి నే
నేవిధినుండువాఁడ? సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 55

చ॥ నిరుపమభక్తియుక్తమతినిత్యము నీపదపూజనంబు నం
బరమునఁ జేసికొందునని పల్కితి నాపనిఁ జేసికొందు ను
ద్ధురమగుభక్తి వత్సలత దోఁపఁగ నీపదయుగ్మమిమ్ము న
న్నరవునరింపఁబోకు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 56

చ॥ అతనుఁదిరస్కరించి వనమందుఁదపంబు నొనర్చుమాని సం
తతిహృదయంబులందువలె నాహృదయంబునఁగూడ నీమహా
స్థితిమయదర్శనంబిడుము; చాలఁగ నాపలుకాదరింపు మీ
హితుపిగఁజూమకొమ్ము సకలేశ్వర శంకర పార్వతీర్వరా॥57

చ॥ అమితమహత్త్వమాముఁబర మాణువుకంటెను సూక్ష్మమై, గిరీం
ద్రము, వినువీధి, వారినిధిదాఁక, ప్రపంచమునందు నిండి సం
యమిహృదయంబులందునను యంబు వసించెదు నీస్వరూపమో
హిమకరమౌళి! కొల్తు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥58

చ॥ వికలతఁజెందెడెందము కవీంద్ర బుధేంద్రుల తిట్లచేత సం
చకితమనంబునం గొలఁది జ్ఞానముహీనతఁ జెందుటన్ భయా
నకగతి ధర్మరాజెపుడు నన్ను వెసంగొని పోవునో హరా
యిఁక ననుఁ బ్రోవరాదె సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥59

ఉ॥ శ్రీరమణీవియోగమును జెందియుఁ జెందదునీరసంపునం
సారము వీడియుర్ విడదుచక్కని నీపదసేవఁ జేయఁగాఁ
గోరియుఁ గోరదీమనను గ్రొవ్వడఁగింపుము వేఁడుచుంటినో
హీరసదృక్శరీర సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 60

చ॥ కలుషములెల్లఁ బాపి యధికంబగు సౌఖ్యమునిచ్చు తీర్థయా
త్రలుసలుపంగనైన, నిరతంబుముముక్షువులైన మానినా
ధులకడనుండనైన, గడుదుస్తరకార్యము నాకటంచు ని
న్నిలఁగరుణింపుమంటి సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 61

చ॥ నిరుపమరూపయుక్త రమణీరమణీయ ముఖావలోకనా
దరవికసద్ధృదబ్జమున ధర్మమునిల్పఁగఁ జేతఁగాకదు
ర్భరదురితక్రియావితతిపాల్పడినాఁడను నన్నుఁగాచి నీ
వెఱుకనొసంగుమయ్య సకలేశ్వర శంకరపార్వతీశ్వరా॥ 62

చ॥ అమలమనీషులై త్రిదశులందఱు లెవ్వనిపాదపద్మయు
గ్మముభజియింతురట్టినినుఁ గాంచఁబ్రయత్నము సేయ
(కుండిపా
పములొనరించినాఁడ నవివాయక నెమ్మదిప్రక్కలోని బ 63
ల్లెములగతిందనర్చు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ మలయజవాసనల్ నిరుపమంబగు వారవధూశిరోమణీ
విలసితరూప సౌఖ్యములు వే హృదయంబునరోసి నీపదం
బులు శరణంబుగాఁదలఁచి ప్రోవుమటంచును వేఁడినాఁడనీ
విలననుఁగావుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 64

చ॥ నరులను వేఁడనేర నఘనాశముఁ జేయుఁడటంచుఁ బాపసం
హరు నినువేఁడినాఁడ ముదమారఁగఁ బాపమువల్లెఁ బాపి నీ

యిరువున నిల్పెదో; నరకమేగతి నీకని యానతిత్తువో
యెఱుఁగననుజ్ఞయిమ్ము సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥65

చ॥ కొమరగుపుణ్య భాస్కరుఁడు గ్రుంకెను గర్వవిమోహ
(విస్ఫుర
త్తిమిరము సాంద్రమై కడుమదింగలఁగించెను జీవయాత్రదు
ర్గమమగునింకఁ గామముఖకంటక సంచయపీడనంబుచే
హిమకరమౌళిభూష సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 66

చ॥ అలఘుదయాప్రభావ! సమయంబిదె నన్నుఁబరిగ్రహింప, ని
ర్మలభవదీయ దర్శనముమాకునొసంగ, దయాబ్ధివీచికా
తలజలబృందమిచ్చి దురితంబులుమాన్ప, నగణ్యమాయశం
బిల నెలకొల్పనీకు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 67

ఉ॥ ఎందఱుభక్తులైనిను నహీనమతిన్ భజియించిమోక్షమున్
బొందిరొ వారిసచ్చరితముల్ విని పాపముసంహరించి,ము
క్తిందగనిమ్ము దర్శనముఁ గీర్తియుసిమ్మని వేఁడుచుంటినా
కెందుఁలకో భవంబు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 68

చ॥ సలుపదుగా త్వదీయపరిచర్యను భక్తియొలర్పనెంతయున్;
దలఁపదుగా ముముక్షుజనధర్మపథంబొకమాఱునైనఁ, దా
నిలుపదుగా వినిశ్చలత నీపదముల్ దనలోన నామనం
బిల నెటుగెల్తుదీని? సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 69

ఉ॥ రోయదుగాదె సంస్మృతిని,గ్రూరశరణ్యతయున్;గడుంగడుం
బాయదుగాదె నీదుపదభక్తి విహీనతఁ బుణ్యకార్యముల్
సేయదుగాదె నామనముచెచ్చెర నిన్ గనకేమి దర్శనం
బీయవె నిన్నుఁగొల్తు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥70

ఉ॥ దక్షుఁడు నిన్నుఁదిట్టి యకృత్యంబొనరించి పరాస్తుఁడయ్యెఁ;గ
ర్వాక్షయుమందె రావణుఁడు పాపము నీరజతాద్రిని త్తి; య
గ్నీక్షణ! పాపతూలతతి నీకుభయంపడి పోనకున్నె? నీ
వీక్షితి నన్నుఁగావ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 71

చ॥ అనలముఁ గంటియందు జటలందును జంద్రకళల్ ధరించిపా
పనిచయతూలనాశనము పర్వఁగఁజేసియు నజ్ఞతాతమం
బును హరియించిమోక్షమిడుమోక్షభవనాత్ముఁడనీవుగాక పో
యినఁ బ్రభువెవ్వఁడయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ కరువలిదూదిపింజెలను, గ్రైరవవైరి తమస్సమూహముల్
బరువడిఁబాఱఁద్రోలునటు పాపముల్ వెసబాపుమయ్యదు
ర్భరభవవార్ధిమున్గితి నపాయముఁబాపి తరింపఁజేసి నీ
యిరవును జేర్పుమయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ కలుషములెల్ల నామదిని గల్గుటఁజేసి నిరంతరంబు ని
ర్మలతను జెందకుండె సుకరంబగు శ్రీవనోసంగి నన్ను ని
యులుతగఁజేర్పఁగావలయు సంకను జూచెదవేల! వేగమే
యెలయుము నన్నుఁగావ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ పటుతరకల్మష ప్రకరబాధితమైన మనంబుతోడ ను
ద్భటమహనీయభక్తియుతభావముతోడనునిన్నుఁగొల్చుచుం
డుటఁగని యూరకుండెదవు నూత్నముగాదిది భక్తరక్షణం
బెటు ననుఁగాతువయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ నిలువఁగఁగూడదో యెదుట; నిల్చినపాదములంగ్రహించిభ
కులు నిను వీడరో మదికిఁదోపదొ భకులగాచుపూన్కి? యు

జ్జ్వాల భవదీయ పాదములువట్టెద దర్శనమిమ్ము దేవ న
న్నిలనిటులుంచెదేల? సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥76

చ॥ అరయఁగ నన్నుఁ బ్రోవభరమా? తరమా కలుషాళివీడ? నా
కరసి యనుగ్రహింపుమనియంటిని; యుంటిని నీదుభక్తితో
సరసదయారసంబిడుము; సౌఖ్యమునఖ్యముఁగల్గఁజేసి నీ
యిరవు ననుగ్రహింపు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 77

చ॥ భవ ఘనమంగళానుభవ, భావభవప్రతిమానరూపసం
భవ, కృతసర్వలోకభవ, ప్రాభవసంఘటితోరుకీర్తి వై
భవ, కృతదైత్యదుష్టజనవారపరాభవ, నిన్నుఁగాక నే
నెవనిభజింతునయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 78

ఉ॥ శ్రీదుఁడవై, సమస్తజనసేవితపాదుఁడవై, మహాఘవి
చ్ఛేదుఁడవై విరోధిజనచింతితఖేదుఁడవై వినోదసం
పాదుఁడవై, యొసంగికడుభాసురతన్ నిరతంబువెల్గు ని
న్నేదరిఁజేర్పుమంటి సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 79

చ॥ హరుఁడవు, సజ్జనాదరుఁడ వాశ్రితభక్తజనాఘజాల సం
హరుఁడవు, సత్కృపాకరుఁడ, వాశ్రితహైమవతీసతీమనో
హరుఁడవటంచెఱుంగుదునునన్ని యెఱింగియునిన్నుఁగాంచఁగా
నెఱుఁగను గావుమయ్య సకలేశ్వర శంకరపార్వతీశ్వరా॥80

ఉ॥ కూరిమిఁజూపకుండెదవు క్రూరమ వైరమభారమాయిటుల్
గోరినపల్కకుండెదవు కోపమ పాపమ తాపమారు టె
ట్లారయ నన్నుఁగావుమని యాడితిఁబాడితి వేఁడితిన్ గదా
ఘోరినిగాకనిన్ను సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 81

ఉ॥ శాంతుఁడవై, త్రిశూలివయి, సర్వజగత్పతివైన నీకు న
య్యంతకగర్వహారుఁడవు, నాశ్రితరక్షకుఁడైననీకు నా
స్వాంతమునందుభక్తికుసుంబర్పఁగ క్రమొక్కెదనాదుకోర్కె నిం
కెంతయుఁదీర్పఁగోరి సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 82

ఉ॥ మానులకందరానిబుధమాన్యగుణంబులుదాల్చియున్నయీ
శానుఁడవెవండో యట్టినినుసంస్తవముంబొనరించి, నాకు స
మ్మానితదర్శనంబు నిడుమాయని వేఁడుచునున్నవాఁడ నిం
కేనియుఁబ్రోవరాదె సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 83

చ॥ పొడముటెఱయాదిగాగరువముల్ గుజనాళిసఖత్వముల్ గడుం
గడుసహాకారులై దనరఁగామముఖారి నిపీడ్యమానులై
మడసెడుమాదృశాలిఁగని మమ్ముసుఖస్థితినుంచరాదె యి
య్యెడ నిమనమ్మినాఁడ సకలేశ్వరశంకరపార్వతీశ్వరా॥ 84

చ॥ జలముననో వనంబులనో చచ్చెదనెల్లపుడైన నన్నుమీ
రలు భవదీయసన్నిధికిరమ్మని తోడ్కొనిపొందులేనిచో
నలశమనాతిదండనమునందు నిర్భజియించుటెట్లు? న
న్నెలయుఁడు వేగబ్రోవ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥85

చ॥ అరివరహంస సంచయ మహాంబుద! కల్మషమేఘజాల భీ
కరపవమాన! మన్మథవికారపదాగతి దండశూక! వి
స్తరకుజనోరగప్రకరతార్క్ష్య! మహేశ్వర! సత్కృపాఢ్య నీ
యిరవునుజేర్పు నన్ను సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ త్రిజగములుద్భవింప, మఱి తేజరిల్లఁ, నశియింప, నెవ్వఁడ
క్కజముగు హేతుభూతుఁడో యాకారణమాదయుఁగల్గునట్టి సి

న్నజహరిముఖ్యదేవనుతు నాత్మను సంస్తవముంబొనర్తు నా
వృజినములెల్లఁబాప సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 86

చ॥ నిమిసముల౯ యుగంబులుగ నేనుదలంచుచునున్న వాఁడనై
వమువగు నీవుగన్పడమి; వత్తువొ రావొ మదీయపాపజా
లముహరియింప నాకడ? కలంఘ్యము భక్తులమాటనీకు;నో
హిమకరభూష! రమ్ము సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥87

చ॥ తొలిజననంబులందు నతిధూర్తసకిల్బిషవృత్తిఁబూని పా
పులకడనుంట నిట్టిభవముంగలిగించియు దుష్టుఁడంచు మీ
రలు భవదీయసన్నిధికి రమ్మనకుంటిరటంచు నెంచి నే
నిలఁ వెతఁజెందియుంటి సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

చ॥ మఱువకుమయ్యనన్ను మతిమందునినీయిలు సేర్చుపూన్కి దు
ర్భరముగదయ్య సంసృతి యపారము నాకుఁదలంప; నింక నే
మరవుగదయ్య యేనిమిషమాత్రమునందునునన్నుఁగాచుటల్;
బెరయఁగదయ్య నన్ను సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

ఉ॥ కూరిమితేఁడ! నీదయనుగోరినవాఁడ, త్వదీయసేవకై
చేరినవాఁడ, పల్కుమని చీఱినవాఁడ, జగాననిల్వ వే
సారినవాఁడ, పుణ్యములుజాఱినవాఁడ, సుపర్వులందు ని
న్నేరినవాఁడనయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 90

చ॥ గతభవమందుఁజేసిన యఖండములైన మదీయపాపసం
తతులవి పీడకుంటనుగదా భవదీయనిజస్వరూపము
ద్యుతగతిఁ బొందనైతి; నని తావకపాదజలేజభక్తి నా
హితి నివుడొందినాఁడ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥

ఉ॥ భీముఁడవీవె, రాముఁడవు; భీషణవైరిచమూవినాశ నో
ద్దాముఁడవీవె, శీతకరధాముఁడవీవె, తలంపఁగాఁ బరం
ధాముఁడవీవె, సర్వగుణధాముఁడవీవె, నతాళికామ! ని
న్నేమనిసంస్మరింతు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 92

ఉ॥ తేనియకంటెఁదీయనయి తీయనిపండులకంటెరుచ్యమై
జానగుపాలకంటెఁ గడు సౌఖ్యదమైగణుతింపఁజల్లనై
మేనలరింపఁజేయఁగల మీవచనామృతమిందు గ్రోలఁగా
నేనెదనెంచుచుంటి సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 94

ఉ॥ నీత్యతిదూరవర్తినయి నీపదయుగ్మముఁ గొల్వకుండి య
దైత్యులచేష్టసల్పుచుబుధప్రకరంబుల తిట్లకోర్చి సా
మత్యముమానిపాపినయి మానసమందునినుఁ భజింతుసా
హిత్యమునిమ్ము దేవ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 95

ఉ॥ శైశవమందుఁబల్కుటకుఁజాలమి, యౌవనమందువిద్య నో
పాశసమాన సంసృతినిబాయఁగలేకనో నిన్ భజియింపలే
దాశమనుండుపట్టుకొనియాత్రముతోఁజనునేమొకావుమీ
వేశరణంటినయ్య సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 96

ఉ॥ కైరవమిత్ర, భూషణవికాసితమౌళిధరా! గిరీశ! యీ
సారతరంగసంగతలసత్తటకృష్ణ సమీపమందు రో
య్యారుననిల్చియున్న నిను నొయ్యనఁగాంచితి మోదమ
[య్యెశూ
లీ! రజతాద్రివాస సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 97

ఉ॥ అక్షయమోదదాయక! మహాత్మక! నిన్నలవిశ్వనాథుఁగా
మోక్షదఁగృష్ణస్వర్ణదిఁగఁబూర్ణదయాస్పదచిత్తమైన మీ

నాక్షినిచన్న పూర్ణముగ నాత్మఁదలంతు నభీష్టసిద్ధికై
ఋతుగణా ప్తజూట సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 98

ఉ॥ దీనుఁడఁగావుమయ్య హర! దృప్తమహాఘుఁడఁగావుమో శివా
మానసజాధికాస్త్రహతమానసయుక్తుఁడఁగావు శోభనా!
యేనిఁక వేఁడఁబోనెవని నేని; నిజాకృతిఁజూపి కావుమా
యేనిదె వేఁడువాఁడ సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 99

ఉ॥ తోఁచఁగవచ్చుఁ బెక్కులయి దోసములీ శతకంబునందు సం
కోచమునొంది నీవుగయికోవనుకో పనిలేదు, భక్తినో
రాచక చెప్పియుంటి ననయంబులు సైతువటంచుఁ; గాక నీ
కే చదువేలనయ్యా సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 100

ఉ॥ మంగళమద్రిజాపతికి మంగళమాతతమానికోటికిన్
మంగళమా బుధేంద్రులకు మంగళమా కవిరాజరాజికిన్
మంగళమా సతీద్వ్యలకు, మంగళమా సుజనాళికంచు నా
యింగితమున్ వచింతు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా।101

ఉ॥ శ్రీయుత పొన్నలూరి కులశేఖర రామయపుత్రసూర్యనా
రాయణనాముఁడన్ నినుఁగరంబు నుతించి మదీయమానసా
ప్యాయనదాయి దర్శనము నాదృతి వేఁడుచునున్న వాఁడ నా
కీయెడ నీవె దిక్కు సకలేశ్వర శంకర పార్వతీశ్వరా॥ 102

సంపూర్ణము.

13271